**పత్రికా ప్రకటన**

**తేది.07.09.2017.**

## మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పెంపుడు సీమ పందులు దొంగిలించిన ముగ్గురు నిందితుల అరెస్టు

### వారి వద్దనుండి రూ.1.20 వేల విలువ చేసే ఎనిమిద సీమ పందులు స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.07.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, వాంబే కాలనీ, డిస్నిల్యాండ్ రోడ్డు, అన్నపూర్నా బార్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితులు మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గుణదల, మూడువంతెనల సెంటర్, కార్మిల్ నగర్, డాన్‌భాస్కో గురు విధ్యాలయం ఆవరణలో పెంచుతున్నటువంటి ఎనిమిది సీమ పందులను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితులను అరెస్ట్ చేసి వారి వద్దనుండి సుమారు 1,20,000 వేల విలువచేసే ఎనిమిది సీమ పందులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, వాంచేకాలనీ చెందిన పాత నేరస్తుడైన 1) కుంభా శివాజి (25 సం॥), ఆటోనడుపుతూ జీవిస్తాడు ఇతనిపై మాచవరం, టూటౌన్, ఇబ్రహీంపట్నం మరియు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో 5-పగటి దొంగతనం కేసులు కలవు ఇవికాక తన తండ్రితో కలసి నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో 2016 సం॥లో పందులు దొంగలించగా నున్న పోలీసువారు అరెస్టు చేసి జైలుకు పంపగా జైలునుండి బయటకు వచ్చి తన పాత ప్రవృత్తిని మానక మరలా పందులు దొంగతనం చేయాలని నిర్నయించుకుని తని వున్నటువంటి చెడువ్యసనాలను తీర్చుకొను నిమిత్తం తను సంపాదించిన సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన బావమరుదులైన వై.ఎస్.ర్ కాలనీకి చెందిన 2) గోగుల శివ (20 సం॥), 3) కట్టా గోపి (20 సం॥) ఈ ముగ్గరు కలసి అర్థ రాత్రి సమయంలో తిరుగుతూ మాచవరం పోలీస్‌స్టేషన్ పరిదిలోని గుణదల, మూడువంతెనల సెంటర్, కార్మిల్ నగర్, డాన్‌భాస్కో గురువిధ్యాలయం ఆవరణంలో పెంచుతున్న ఎనిమిది సీమ పందులను రాత్రి సమయంలో ముగ్గరు కలసి దొంగిలించి వాటిని వాంబే కాలనీ, డిస్నిల్యాండ్ వద్ద దాచినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితులను అరెస్ట్ చేసి వారి వద్దనుండి సుమారు 1,20,000 వేల విలువచేసె ఎనిమిది సీమ పందులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.07.09.2017న సి.సి.యస్. టీమ్-7, ఎస్.ఐ శ్రీ యమ్.సత్యన్నారాయణగారు వారి సిబ్బందితో వెళ్ళి సదరు నిందుతును విజయవాడ సిటీ, వాంబే కాలనీ, డిస్నిల్యాండ్ రోడ్డు, అన్నపూర్నా బార్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న 1) కుంభా శివాజి (25 సం॥), 2) గోగుల శివ (20 సం॥), 3) కట్టా గోపి (20 సం॥) అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు 1,20,000 వేల విలువచేసే ఎనిమిది సీమ పందులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --